# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 261 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 27 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

# కన్నుమూత

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో కన్నుమూశారు. ఆర్థిక సంస్కరణల సూత్రధారి, యూపీఏ కూటమికి ప్రధానిగా 2004-14 మధ్య పని చేశారు. 1991లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారడంతో మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్ దవాఖానకు తరలించారు. ఆయనకు తీవ్ర అస్వస్థతతో ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలుసుకున్న వెంటనే ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియాగాంధీ, వాయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ హుటాహుటిన ఎయిమ్స్ దవాఖానకు చేరుకున్నారు. ప్రధాని నరేంద్రమోదీ.. మన్మోహన్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఎయిమ్స్ దవాఖానకు ప్రముఖులు రానున్న నేపథ్యంలో పోలీసు భద్రత పెంచారు. కర్ణాటకలోని బెల్గాం పర్యటనలో ఉన్న లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు.



## ప్రమాదంలో మహాత్మా గాంధీ

# వారసత్వం

### పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్‌లపై సోనియా ధ్వజం

### రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఖర్గే

### బెళగావిలో సిడబ్ల్యూసి సమావేశాలు ప్రారంభం

బెంగళూరు, డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం): మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## కామారెడ్డి జిల్లాలో కలకలం

### ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి

### చెరువులో మృతదేహాలు గుర్తింపు..ముమ్మర దర్యాప్తు



కామారెడ్డి, (ప్రభాత ఉదయం): పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ ..మిగతా 2లో



## గ్రూప్-1 అభ్యర్థులకు

# హైకోర్టు షాక్

హైదరాబాద్, (ప్రభాత ఉదయం): గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## ఇండియా కూటమిలో

# భగ్గుమన్న విభేదాలు

### ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?



న్యూఢిల్లీ, (ప్రభాత ఉదయం): ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ..మిగతా 2లో

# నో బెనిఫిట్ షోస్.. నో టికెట్ రేట్స్ హైక్



## తేల్చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం): అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు సమక్షలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేటర్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కెఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, ..మిగతా 2లో




2

## సినిమా వాళ్లను

# బెదిరించే ప్రయత్నం

### సీఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



# ప్రమాదంలో మహాత్మా గాంధీ వారసత్వం

మొదటి పేజీ తరువాయి...

లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్ర్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యం÷-ర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేడ్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలనుకుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

# ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

మొదటి పేజీ తరువాయి...

ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# కామారెడ్డి జిల్లాలో కలకలం

మొదటి పేజీ తరువాయి...

మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్చాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్చాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# సినిమా వాళ్లను బెదిరించే ప్రయత్నం

**హైదరాబాద్, (ప్రభాత ఉదయం):** సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

# నో బెనిఫిట్ షోస్.. నో టికెట్ రేట్స్ హైక్

మొదటి పేజీ తరువాయి...



సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు. సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు అనేది చాలా చిన్న అంశం అని నిర్మాత దిల్ రాజు అన్నారు. హైదరాబాద్ లో ఇతర భాషల షూటింగ్ లు జరుగు తున్నాయి. ఇపుడు వరల్డ్ హాలీవుడ్ సినిమా షూటింగ్ లు జరగాలని సీఎం అన్నారు. 15 రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సీఎం కి రిపోర్ట్ ఇస్తాం అని అన్నారు.

# యువత స్వయం ఉపాధి పథకాలతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



తొండు పల్లి వద్ద హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, డిసెంబర్ 26( ప్రభాత ఉదయం) యువకులు విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. మేకల వెంకటేష్ ముదిరాజ్ హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వద్ద నూతనంగా నిర్మించి ఏర్పాటు చేసిన హెూటల్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం ప్రారంభించారు హెూటల్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండ స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని తమ కాళ్లపై తాము నిలబడి ముందుకు సాగాలని సూచించారు. స్వయం ఉపాధి పథకాలు ఎంచుకునే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు . భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్. మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి. నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. మమతా శ్రీనివాస్. కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్. కొనమోల భారతమ్మ. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్. నీరటి శేఖర్ ముదిరాజ్. పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొని మేకల వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా తిరుపతయ్య యాదవ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ... బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతయ్య యాదవ్‌కు బిసి పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రం అందజేస్తున్న యుగంధర్ గౌడ్

# పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేసిన వ్యక్తి వంగవీటి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు

కూకట్‌పల్లి,డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం): నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కొనియాడారు. గురువారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ... నాయకుడంటే నమ్మిన వారికి, ప్రజలకు కష్ట, సుఖాలలో వెన్నంటి ఉన్నవారే నాయకులని ఆ కోవలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా ముందు వరుసలో ఉ ంటారన్నారు. బడుగు, బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. వంగవీటి మోహన రంగా రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని కొనియాడారు. వంగవీటి మోహన



వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

రంగా ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ తరం నాయకులు వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి

## బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి వంగవీటి:జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న జనసేన నాయకులు

కూకట్‌పల్లి,డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం) నిరుపేదల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నిజమైన నాయకుడు వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా గారి 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ మిత్రమండలి కూకట్ పల్లి కాపు సంఘ సభ్యులు, అధ్యక్షుడు మోటే పల్లి భరత్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు, బలహీన వర్గాల కొరకు, ప్రజా సమస్యల కొసం పోరాడి తన ప్రాణాలు సైతం అర్పించిన మహా నాయకుడు అని, రంగా ని ఆదర్శంగా తీసుకొని మనం అందరము పేద ప్రజలకు సేవ చేసే మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, వివిధ పార్టీ నాయకులు, కాలనీవాసులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మగిరి సాయి మందిరంలో నూతన జంట వివాహం

శంషాబాద్, డిసెంబర్ 26( ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ ధర్మగిరి సాయి బాబా ఆలయంలో పెళ్లి వేడుకలు జరిగాయి. అంబిక వివాహము శివతో బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. సామాన్యంగా సాయిబాబా ఆలయంలో వివాహాలు చేసుకోవడం చాలా అరుదుగా జరుగుతుంది. శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయం వద్ద అన్నదానం కోసం వ్యవస్థాపక ట్రస్ట్ బోర్డు చైర్మన్ ధరణి మాత. శివ సాయి దత్తు ఏర్పాటు చేసిన మండపంలో నూతన జంట ఏకమైంది. ఈ ఆలయంలో వివాహం జరగడం ఇదే మొట్టమొదటిసారి అని శివ సాయి దత్తు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన బంధుమిత్రులు. శ్రేయోభిలాషులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాయిబాబా ఆలయంలో వివాహాలు చేసుకునే వారికి తాము అన్ని విధాల ప్రోత్సాహాన్ని అందజేస్తామని శివ సాయి దత్తు తెలిపారు.



సాయిబాబా ఆలయంలో ఒకటైన నూతన జెంట

# రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

## టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్

ముంబయి, డిసెంబర్ 26( ప్రభాత ఉదయం): రాబోయే ఐదేళ్లలో టాటా గ్రూప్సంస్థల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. తయారీ రంగంలో త్వరలో భారత్‌లో స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాటరీలు, సెమీ కండక్టర్లు, విద్యుత్ వాహనాలు, సోలార్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు 2024 సంవత్సరాన్ని అనూహ్య సంవత్సరంగా మార్చేశాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ ఇయర్ ఎండ్ నోట్‌ను విడుదల చేశారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా, రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ పేర్కొన్నారు.

# పేదలకు అండగా నిలబడే పార్టీ సీపీఐ



బుద్వేల్ లోని రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యాలయ ఆవరణ లో పార్టీ జెండా ఎగుర వేసిన సిపిఐ కంట్రోల్ కమీషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు



రాజేంద్రనగర్‌లో జెండా ఎగుర వేసిన సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి ఎం ఎ రియాజ్



మైలార్ దేవుపల్లిలో పార్టీ జెండా ఎగుర వేసిన మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

బుద్వేల్ డిసెంబరు26(ప్రభాత ఉదయం): వంద సంవత్సరాలుగా పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి నడిపిన కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్యానంతరం నేటికి పేదలకు అండగా నిలబడుతూనే ఉ ఒదన్నారు. సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం ఆయన బుద్వేల్ లో గల రంగారెడ్డి జిల్లా సీపీఐ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబరు 26న కాన్పూర్ పట్టణంలో సీపీఐ పార్టీ ఆవిర్భవిం చిందన్నారు. భగత్ సింగ్, సుకుదేవ్, రాజగురు లాంటి వారు ప్రాణాలను సైతం బలిగా అర్పించారన్నారు. తెలంగాణ ప్రాంతంలో సాయుధ పోరాటాన్ని నడిపి దున్నే వాడికే భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కోసం జాగీర్ దారులను, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపింది సీపీఐ పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు వీర మరణం పొందారన్నారు. అప్పటి పోరాటాల వలన 10లక్షల ఎకరాల భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించడానికే సీపీఐ అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అలాంటి పార్టీలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ నెల 30వ తేదీన పెద్ద ఎత్తున సీపీఐ బహిరంగ సభ ఉంటుందన్నారు.

**వివిధ ప్రాంతాలలో..**

మైలార్ దేవుపల్లి చౌరస్తాలో మున్సిపల్ సంఘం రాష్ట్ర యూనియన్ కార్యదర్శి వనంపల్లి జై పాల్ రెడ్డి, రాజేంద్రనగర్ చౌరస్తాలో సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి ఎంఎ రియాజ్ లు పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే అనంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జే. విజయానంద్ గౌడ్, బీసీ సంఘం జిల్లా నాయకులు జె.సదానందంగౌడ్, గండిపేట్ మండల కార్యదర్శి స్వామీ, పార్టీ కార్యాలయ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు పాండు, బండి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## జోరావర్ సింగ్, ఫతేసింగ్ ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### నౌ నంబర్ గురుద్వార్‌లో వీర బాల దివాస్‌లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ నౌ నంబర్ గురుద్వార్ లో వీర బాల దివాస్ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురుద్వార్ ఇస్లాం మతోన్మాదానికి బలైన అమరవీరులకు నివారణ అర్పించి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1704వ సంవత్సరంలో మొగలు నవాబ్ అయిన వజీర్ ఖాన్ మతం మారాలంటూ ఇద్దరు షహజాదేలను



సిఖ్ చావునిలోని గురుద్వార్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

చిత్రహింసలు పెట్టారు. అయినా ధర్మాన్ని మార్చుకునేందుకు 9 ఏళ్ల జోరావర్ సింగ్, 7 ఏళ్ల ఫతేసింగ్ నిరాకరించారు. 1704 డిసెంబర్ 26న వీరిద్దరు బలిదానం చెందారు. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగల్ సిక్కుల పదవ గురువు గురుగోవింద్ సింగ్ చిన్న కుమారులు(సాహెబ్‌జాదేలు). వీరి ధైర్య, సాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా డిసెంబర్ 26న 'వీర బాల్ దివస్' ఇస్లాం మతోన్మాదానికి బలైన అమరవీరు లను స్మరించు కోవాలని ధర్మం కోసం వారు చేసిన ప్రాణత్యాగం గుర్తుగా మనం ఈ బాల దివాస్ జరుపుకొని మన ఐక్యతను చాటాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి కొమరయ్య అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ గురుజార్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 13 రోజుల పాటు విద్యార్థులకు ఆటల పోటీలు

బుద్వేల్, డిసెంబరు26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆద్వర్యంలో ఈ నెల 27 నుంచి జనవరి 8వ తేదీ వరకు సిక్ చావునీలో గల గురునానక్ హై స్కూల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఎం.ప్రభాకరచారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్ రజనీకాంత్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శులు బోయ లక్ష్మణ్, వేణుగోపాల్ లు తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 27న ఉదయం 10 గంటలకు ఈ పోటీలను రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, విశ్రాంత ఎస్సీ ప్రీతమ్ సింగ్ ప్రారంభిస్తారన్నారు. ప్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, పేయింటింగ్. వ్యాస రచన, వకృత్వ పోటీలతో పాటు క్యారమ్స్, చెస్, స్పెల్ బీ, అదెలెటిక్స్, షాట్పుట్, మోనో యాక్షన్, కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల బాలికలకు విడివిడిగా పోటీలు ఉంటాయన్నారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు ఉం టాయన్నారు. ప్యాన్సీ డ్రెస్ పోటీలు హైదరాబాద్ స్కాట్స్ స్కూల్ లో నిర్వహించనుండగా, మిగతా పోటీలన్ని గురునానక్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుందన్నారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుంచి నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల పోటీలు

### నేటి నుంచి జనవరి 8 వరకు ఈ పోటీలు

### అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి జి శరవన్ కుమార్

రాజేంద్రనగర్, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆద్వర్యంలో ఈ నెల 27 నుంచి జనవరి 8వ తేదీ వరకు సిఖ్ చావుని లో గల గురు నానక్ హై స్కూల్ గ్రౌండ్స్ లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఎం ప్రభాకర చారి, ప్రధాన కార్యదర్శి జి శరవన్ కుమార్, కోశాధికారి ఎస్ ఆర్ రజనీకాంత్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శులు బోయ లక్ష్మణ్ , వేణు గోపాల్ లు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ నెల 27న ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, విశ్రాంత ఎస్ పీ ప్రీతం సింగ్ లు ఈ పోటీలను ప్రారంభిస్తారని అన్నారు. ఫ్యాన్సి డ్రెస్, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాస రచన పోటీలతో పాటు క్యారమ్స్, చెస్, స్పెల్ బీ, అథ లేటిక్స్, షాట్ పట్, మోనో యాక్షన్, వక్తృత్వ పోటీలు, కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల బాలికలకు విడి విడి గా పోటీలు ఉంటాయన్నారు. జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు హైదారాబాద్ స్కాట్స్ స్కూల్ లో నిర్వహించనుండగా మిగతా పోటీలన్ని గురు నానక్ హై స్కూల్‌లో నిర్వహిస్తామన్నారు. రాజేంద్రనగర్ మండలం లో ఉన్న గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల నుంచి 4000 మంది విద్యార్తినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు.

## ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్‌గా డాక్టర్ సీహెచ్ శ్రీనివాస రావు



డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస రావు,



న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ

బుద్వేల్, డిసెంబరు26(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) డైరెక్టర్ గా కొనసాగుతున్న డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాస రావు గురువారం న్యూ ఢిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నార్మ్ నుంచి రిలీవ్ అయ్యారు. క్రిష్ణా జిల్లా అనిగండ్లపాడు లో 1965 అక్టోబరు 4న జన్మిం చిన ఆయన అదే గ్రామంలో ప్రాధమిక విద్యాభ్యాసం చేశారు. జగ్గయ్యపేట్ లోని ఎస్జీఎస్ కళాశాల తో ఇంటర్ చదివారు. 1982-88 వరకు బాపట్ల వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్, ఎమ్మెస్సీ అగ్రికల్చర్ విద్యనభ్యసించారు. 1988-91 మధ్య కాలంలో న్యూ ఢిల్లీ లోని ఐఏఆర్ఐ లో ఆయన పీహెచ్ డీ పూర్తి చేశారు. అదే సంస్థకు ఆయన డైరెక్టర్ గా నియమితులు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. హరిత విప్లవం ప్రారం భం ఐఏఆర్ఐ నుంచే జరిగిందన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ వంటి వారు ఈ సంస్థకు డైరెక్టర్ గా పనిచేశారని గుర్తు చేశారు. 1500 ఎకరాలలో ఆరు వందల మంది శాస్త్రవేత్తలతో ఐఏఆర్ఐ దేశంలోని రైతాంగానికి సేవలందిస్తుందన్నారు. మూడు సుషతరాల పాటు తాను ఈ పదవిలో కొనసాగుతానన్నారు. గతంలో డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సాయిల్ సైన్స్ (ఐఐఎస్ఎస్), సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైలాండ్ అగ్రికల్చర్ ( క్రీడా) లకు డైరెక్టర్ గా పనిచేశారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ పెలో గా, నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పెలోగా, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ కు ఫెలోగా ఉన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి భారత ప్రభుత్వం రఫీ అహ్మద్ కిద్వాయ్ అవార్డును అందజేశారు. ఆయన అనేక రాష్ట్ర, కేంద్ర సంస్థలలో పనిచేశారు. వాతావరణ మార్పులపై అమెరికాలో జరిగిన కాన్ఫరెన్స్ కు భారత ప్రతినిధిగా హాజరైనారు.

### డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు హయాంలో నార్మ్ ఎంతగానో అభివృద్ధి

నార్మ్ కు రెండు పర్యాయాలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు డైరెక్టర్ గా పనిచేశారు. ఆయన హయాంలో నార్మ్ ను సుందరంగా తీర్చిదిద్దారు. నార్మ్ క్యాంపస్ లోని ప్రతి చెట్టుకు ఆయన వెంబరింగ్ చేయించారు. ముళ్ల చెట్లతో ఉన్న సలాన్ని ఆయన అందమైన పార్కుగా అభివృద్ధి చేశారు. నార్మ్ డైరెక్టర్ కార్యాలయం ప్రక్కన సహజ సిద్ధంగా ఏర్పడిన పెద్ద గుంత ప్రాంతాన్ని చెరువు గా అభివృద్ధి చేసి అందులో చేవల పెంపకం చేపట్టారు. సమీకృత వ్యవసాయం ఎలా చేయవచ్చో రైతులకు, శిక్షణకు వచ్చే అధికారులకు తెలిపే విదంగా ఈ కొలను ను అభివృద్ధి చేశారు. రోడ్లను అభివృద్ధి చేశారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నిర్వహించే క్రీడలకు వేధికంగా నార్మ్ ను తీర్చిదిద్దారు. నార్మ్ లో పనిచేస్తున్న నాలుగవ తరగతి సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయడంలో డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు కృషి ఎంతగానో ఉంది.



క్రీడా పోటీలను స్థానిక పాస్టర్ మోన్నో సైమన్, మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,

## క్రీడాకారులు ఆటలను స్ఫూర్తిగా తీసుకొని ఆడాలి

### మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్.. నూతన సంవత్సర పండుగ సందర్భంగా క్రీడా పోటీలు

కొత్తకోట, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో యం.బి చర్చి ఆధ్వర్యంలో యువతీ,యువకులకు. చిన్నారులకు క్రిస్మస్, నూతన సంవత్సర పండుగల సందర్భంగా గురువారం క్రీడా పోటీలను స్థానిక పాస్టర్ మోన్నో సైమన్, మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ ... క్రీడాకారులు ఆటలను స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని ప్రతి ఒక గేమ్ లో గెలుపు ఓటములు సహజమని చదువుతోపాటు క్రీడలు కూడా యువతకు అవసరమని చెప్పారు. ఆట పోటీల నిర్వాహకులు మాట్లాడుతూ... క్రికెట్, వాలీబాల్, షటిల్,కబడి,పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలను మూడు రోజులు పాటు నిర్వహిస్తామని. గెలుపొందిన క్రీడాకారులకు నూతన సంవత్సరం వేడుకల్లో యం.బి చర్చిలో బహుమతుల ప్రధానం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కే.కృపయ్య,సెక్రటరీ బి.నిక్సన్, బోయేజ్,మిషేక్,అయ్యన్న,జయరాజ్, జెకె రాజు, పి.సురేష్,ప్రవీణ్ కుమార్, కర్ణ కుమార్, దేవిడ్ రాజ్, జెడి.సంపత్,యం.భాస్కర్, నవీన్ కుమార్, పద్మ కుమార్, కొమ్ము సుజ్ఞానం,మోహన్, తదితరులు పాల్గొన్నారు.



బాల దివస్‌లో పాల్గొన్న చేవెళ్ళ లోకసభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## గురుద్వారాలో వీర బాల దివస్

బుద్వేల్, డిసెంబరు26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ సిక్ చావునీలో గల గురుద్వార లో గురువారం జరిగిన వీర బాల దివస్ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.1704వ సంవత్సరంలో మొఘల్ నవాబు అయిన నజీర్ ఖాన్ మతం మారాలంటు చిన్నారులైన జోరావర్ సింగ్, పతే సింగ్ లను చిత్ర హింసలు పెట్టినా, వారు నిరాకరించారన్నారు. అయితే వారిని నజీర్ ఖాన్ హత్య చేయించారన్నారు. సిక్కుల 10వ. గురువు అయిన గురు గోవింద్ సింగ్ చిన్న కుమారులు మరణించి సాహెబ్ జాదే లు చరిత్రలో నిలిచి పోయారన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటు ప్రతి ఏటా డిసెంబరు 26న వీర బాల దివస్ ను జరుపుకుంటున్నారన్నారు. వారి ఆత్మకు శాంతి కలుగాలని ప్రార్ధనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్. మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, షాబాద విజయ్ కుమార్, సిక్కు మత పెద్దలు పాల్గొన్నారు.



కేంద్ర సహాయ మంత్రికి సన్మానం చేస్తున్న బీజేపీ నాయకులు

## కేంద్ర సహాయ మంత్రికి బీజేపీ ఆధ్వర్యంలో సన్మాణం

బుద్వేల్, డిసెంబరు26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్‌లో గల నేషనల్ ఫిషరీస్ డవలప్మెంట్ బోర్డు (ఎన్ ఎఫ్ డీ బీ) లో గురువారం జరిగిన అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి నగరానికి వచ్చిన కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పీ సింగ్ భాగల్ ను రంగారెడ్డి జిల్లా కు చెందిన బీజేపీ నాయకులు కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మరెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్, నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం. కొమురయ్య, ఎన్.జగన్. ఎస్.విజయ్ కుమార్ లు ఉన్నారు.ద





కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బుద్వేల్, డిసెంబరు26(ప్రభాత ఉదయం): హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం బాబుల్ రెడ్డి నగర్ లోని శ్రీ పోచమ్మ దేవాలయం అవరణలో గల బీర లింగేశ్వర స్వామీ కళ్యాణ మండపంలో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం వ్యవస్తాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యకులు మాడారం క్రిష్ణ. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎస్.వెం కటేశ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గొర్రెలకు ఇన్సూరెన్స్, గొర్రెల కావరుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చేతన్ ఆనం ద్. హనుమంతు, రామచందర్, శ్రీనివాస్, ఆశోక్, శ్రీసు తదితరులు పాల్గొన్నారు.

## తాగి వేదిస్తున్నాడని అక్కతో కలసి భర్తను హత్య చేసి గోనే సంచిలో పెట్టి రోడ్డుపక్కన పడవేసిన మహిళ అరెస్ట్



మహ్మద్ ముంతాజ్ అలమ్

బుద్వేల్ డిసెంబరు26(ప్రభాత ఉదయం): కట్టుకున్న భర్తను అక్క సహాయంతో గొంతుకు బట్ట, నవారు తాడుతో ఉరి బిగించి హత్య చేసి మృతదేహాన్ని ప్లాస్టిక్ సంచీలో పెట్టి రోడ్డు పక్కన పడవేసిన భార్యతో పాటు ఆమెకు సహకరించిన అక్కను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి.... బీహార్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ముంతాజ్ ఆలామ్(40), రోషన్ ఖాతూన్(35) భార్యభర్తలు. వీరికి 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా, నలుగురు సంతానం ఉన్నారు. బ్రతకు దెరువు కోసం ఈ కుటుంబ నగరానికి వచ్చి మైలార్దేవువల్లి ఉడంగడ్డ లో నివాసం ఉంటున్నారు. ముంతాజ్ ఆలమ్ స్థానిక చికెన్ సెంటర్ లో పనిచేసేవాడు. ముంతాజ్ ఆలమ్ ప్రతి రోజు తాగి వచ్చి భార్య రోషన్ ఖాతున్ ను వేదించేవాడు. అది తట్టుకోలేక ఎలాగైన భర్తను హత్య చేయాలని భావించి అక్క రవీనా బీబీతో విషయాన్ని చెప్పింది. వారిరువురు కలిసి ఈ నెల 20న రాత్రి త్రాగి వచ్చి ఇంట్లో మత్తుగా పడుకున్న ముంతాజ్ ఆలమ్ ను అదే రాత్రి రోజు రోషన్ కాతున్, ఆమె అక్క రవీనా బీబీ లు గొంతుకు బట్ట, నవారు తాడుతో బిగించి హత్య చేశారు. అనంతరం అతని మృతదేహాన్ని ప్లాస్టిక్ గోనే సంచీలో మూట కట్టి 21వ తేదీన తెల్లవారు జామున మూడు గంటలకు ప్యాసింజర్ ఆటోలో పెట్టుకుని దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వెళ్లే మార్గంలో హప్పీ వైన్స్ ముందు గల నీరు లేని డ్రైనేజీ కాలువలో పడవేసి వెళ్లిపోయారు. ఈ నెల 24వ తేదీ ఉదయం రోడ్లు శుభ్రం చేస్తున్న రాజేం ద్రనగర్ సర్కిల్ పారిశుధ్య సిబ్బందికి గోనే సంచీలో నుంచి దుర్వాసన వస్తుండటం గమనించి శానిటరీ ఇన్స్ పెక్టర్ జగన్మోహన్ కు సమాచారం ఇచ్చారు. ఆయన మైలార్దేవుపల్లి పోలీసులకు తెలుపడంతో ఇన్స్ పెక్టర్ నరేందర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియ మార్చ్యూరీకి తరలించారు. గుర్తు తెలియని మృతదేహం గా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ నెల 21వ తేదీ తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతం లో ఇద్దరు మహిళలు ప్యాసింజర్ అటోలో వచ్చి గోనె సంచీని హప్పీ వైన్స్ ముందు గల నీరు లేని డ్రైనేజీ కాలువలో పడవేసినట్లు సీసీ పుటేజీ ద్వారా తెలుసుకున్నారు. లోతుగా దర్యాప్తు చేపట్టగా మృతుడు దుర్గానగర్ కు చెందిన మహ్మద్ ముంతాజ్ ఆలమ్ గా గుర్తించారు. విచారణలో భార్య రోషన్ ఖాతూన్, ఆమె అక్క కలసి ఈ హత్య చేసినట్లు కనుగొన్నారు. వారిరువురిని అరెస్ట్ చేసి గురువారం రిమాండ్ కు తరలించినట్లు మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ నరేందర్ తెలిపారు.



న్యూ ఇయర్ క్యాలెండర్ను విడుదల చేస్తున్న బిసి జాగృతి సేన ప్రతినిధులు

## బీసీ జాగృతి సేన క్యాలెండర్ ఆవిష్కరణ

గద్వాల టౌన్, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన బిసి జాగృతి సేన 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ బాబు ఆధ్వర్యంలో బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు, బూర్గుపల్లి కృష్ణ యాదవ్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిసి మేధావులు, విద్యావంతులు, ఉద్యమకారులు, అధికారానికి ఆమడ దూరం, బీసీ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలలో చైతన్యం నింపి వచ్చే స్థానిక ఎన్నికలలో జనరల్ స్థానాలను సైతం కైవసం చేసుకుని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గద్వాల నియోజకవర్గానికి బిసి సామజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు,. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి నాయకులు పచ్చర్ల శ్రీనివాస్ , బహుజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు గొడుగు నరసింహులు, గోపాల్, నాగేష్, తదితరులు, పాల్గొన్నారు



బాలాజీ నగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

## ముదిరాజ్‌ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తా

### సంఘం నూతన అధ్యక్షుడు ఆకుల నరేందర్

కూకట్‌పల్లి,డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ ఉన్నారు. మొదట ఈ ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కోసం ప్రయత్నాలు చేయగా ఎవరికీ సఖ్యత కుదరలేదు. చివరకు ఎన్నిక అనివార్యం అయింది. పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. వర్కిన్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ నియమించబడ్డారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమింప బడ్డారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ సంఘం అభివృధికి కృషి చేస్తానని అన్నారు.



గౌతమ్ నగర్ లో కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### పేద ప్రజల కోసం కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయం... కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి,డిసెంబర్ 26 (ప్రభాత ఉదయం) నిరుపేదల వినియోగం కోసం అల్ అన్సారి సొసైటీ కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ లో అల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో లో 210 గజాలలో వారి సొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ ను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల పెళ్లిళ్ల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడం నిజంగా హర్షించదగ్గ విషయమని, కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్ సలఉద్దీన్అధ్యక్షులు, ఎండి గౌస్ ఉపాధ్యక్షులు, ఎండి యూసుఫ్, ఎండి ఖలీల్, గోరేమియా, ఎండి నిస్సార్ అహ్మద్, ఎండి ముజీబ్, ఎండి అక్రం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెబ్బేర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి

పెబ్బేర్, డిసెంబర్ 25(ప్రభాత ఉదయం) హైదరాబాదులోని శంషాబాద్ కోత్వాల్ గూడ ఆనంద్ కన్వెన్షన్ హాల్ లో వనపర్తి మాజీ డిఎస్ పి కిరణ్ కుమార్ కూతురు వివాహానికి పెబ్బేర్ మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి లు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు.





నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌని బుచ్చారెడ్డి


## పేదల కోసం అనుచబడ్డ బతుకుల్లో వెలుగుల కోసం అవిశ్రాంత పోరాటాలు నడిపిన ఏకైక పార్టీ సీపీఐ

### సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేస్తున్న అపార్టీ నాయకులు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం)భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ 100వ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం గద్వాలలోని కృష్ణవేణి చౌరస్తా నందు సీపీఐ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, పాలమూరు అధ్యయన వేధిక కన్వీనర్ ఎగ్బల్ పాషా, టీపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, తదితర నాయకులు మాట్లాడుతూ... ఈ 100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించిందని కొనియాడారు. పేదల కోసం అనుచబడ్డ బతుకుల్లో వెలుగుల కోసం అవిశ్రాంత పోరాటాలు నడిపిన పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. సమస్త శ్రమ జీవులకోసం దోపిడీ శక్తులను ఎదిరించి పోరాడి త్యాగాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందని తెలిపారు. నాటి స్వతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాటి నైజాంలకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీనీ వారు పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం కడు పేద వాడికి అండగా, కార్మిక , కర్షక , విద్యార్థి ,యువజన ,మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు, కళారంగం ,పత్రికా మీడియా రంగాలు , దేశ అభివృద్ధి కోసం ఆఅనునిత్యం దేశ ప్రజల సంక్షేమం కోసం పోరాడిందని ఇకముందు పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ రోజు ప్రజలు అందరూ దేశం స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే కమ్యూనిస్టు లు అందించిన ప్రజా చైతన్యం అని చెప్పక తప్పదని ఇలాంటి పార్టీ ఇండియా లో 100 ఏళ్లుగా ప్రజల మధ్య కొనసాగటం మార్క్సిజం లెనినిజం మూల సూత్రాలను అధ్యయనం చేస్తూ వర్గ దృక్పధం లోని గొప్పదనం ఎప్పటికైనా కుల మత అంతరాలులేని సమ సమాజం స్థాపన అంటే సోషలిజం ఇండియాలో అమలు అవుతుందనీ దానికోసం కోసం సిపిఐ కృషి కొనసాగుతుందనీ స్పష్టం చేశారు. పెట్టుబడి దారి సామ్రాజ్యం లో కమ్యూనిస్టు లకు కొద్దిగా ఒడి దిడుకులు అవాంతరాలు కలిగినా అంతిమ ఫలితం సోషలిజమే ప్రజలకు ప్రత్యామ్నాయం అన్నారు.100 ఏళ్లుగా ఎర్ర జెండా ను మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు , వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలతో పార్టీ ని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు రెడ్ సెల్యూట్ తెలిపారు . తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీపీఐ భవిష్యత్ లో ప్రజల కోసం మరింత రాజీలేని పోరాటాలకు నాంది పలుకుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, టిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ పాషా వాల్మీకి, లెక్చరర్ పరేష్ బాబు, వెంకటేష్ , ప్రవీణ్, రైతు సంఘం నాయకులు గోపాల్ రావు, ఏఐటీయూసీ కాసీమ్, కార్మిక సంఘం అధ్యక్షులు ఆశాన్న, దప్పు తిమ్మప్ప,వెంకట్రామిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ , పరమేష్,ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మస్తాన్, లారి హమాలీ సంఘం అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి రాజు, బైక్ రిక్షా కార్మికులు తిమ్మప్ప, రాకేష్, ధర్మాన, వెంకట్రములు, బడేశాబ్, శేషన్న, పాండు, మళ్ళీ, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు

## అన్ని మతాల ప్రార్థనాల అభివృద్ధికి కృషి చేస్తా



ఆలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి రాఘవేంద్ర కాలనీలో ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనా లయాల అభివృద్ధికి కృషి చేస్తానని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 24 వార్డు లో గల రాఘవేంద్ర కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... 15 ఫైనాన్స్ కింద రూ.7లక్షల వ్యయంతో ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వార్డు కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, గద్వాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్, పూడూరు కృష్ణ, రిజ్వాన్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ గోవిందు, షుకూర్, తెలుగు దౌలన్న, తెలుగు చిన్న స్వామి, తెలుగు నర్సింహులు,తెలుగు జెమిని, తెలుగు రాము, తెలుగు రామాంజి, తెలుగు నరసింహ, తెలుగు రమేష్, తెలుగు అంజి, నెమలికంటి నరసింహులు, నాగేందర్ యాదవ్, నెమలికంటి రామాంజి, శంకర్ గౌడ్, ధర్మ నాయుడు, టైలర్ సిద్ధిక్ పాటు ప్రజలు మరియు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి సన్మానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు

## మాజీ రాజ్యసభ సభ్యులు , వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కొత్తకోట శ్రీ కృష్ణ దేవాలయ కమిటీ సభ్యులు

కొత్తకోట, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో గురువారం నూతన శ్రీకృష్ణ దేవాలయ విరాళం కార్యక్రమంలో భాగంగా కొత్తకోటకు విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు ,వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న నూతన శ్రీకృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. ఈ శుభ సమయంలో శ్రీకృష్ణ కమిటీ సభ్యులతో కాసేపు ముచ్చటించి ఆలయానికి కావలసిన సముదాయాన్ని తన వంతు భాగంగా 2025 ఫిబ్రవరి 13 నాటికి శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట వివిధ రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని సంతోష వ్యక్తపరిచారు.



## ఏబీవీపీ తెలంగాణ ఎస్ఎఫ్‌డి కో కన్వీనర్‌గా గద్వాల జిల్లా విద్యార్థి వెంకటేష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) ఏబీవీపీ తెలంగాణ ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ గా గద్వాల జిల్లా విద్యార్థి వెంకటేష్ ఎన్నికయ్యారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ 43వ రాష్ట్ర మహాసభలు గురువారం సిద్దిపేటలో జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అందులో భాగంగా మారుమూల ప్రాంతమైన గద్వాల జిల్లా ఐజ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి వెంకటేష్ కు ఏబివీపీ తెలంగాణ స్టేట్ ఎస్ఎఫ్ డి కో కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖకు జిల్లా శాఖ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణ పరిధిలో పిల్లిగుండ్ల కాలనీలో 7క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గద్వాల టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ కళ్యాణ్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఉలిగేపల్లికి చెందిన ఎరుకలి రమేష్ అనే వ్యక్తి పిల్లిగుండ్ల కాలనీలో గుట్టుగా పీడీఎస్ బియ్యం దందాని సాగిస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై గురువారం తెల్లవారుజామున అశోక్ లే ల్యాండ్ వాహనంలో అక్రమంగా తరులుతున్న 7 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. గద్వాలలో ఎవరైనా అక్రమ పీడీఎస్ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.